## ఇండియా: నొప్పిని తగ్గించే చికిత్సా విధానాన్ని అమలు చేయాలి.

ప్రభుత్వపు కార్యాచరణ లేకపోవడం, గట్టి నియమ, నిభంధనల వాటి వల్ల వందలు వేలాది మంది రోగులు పడే ఇక్కట్లు.

(క్రొత్త ఢిల్లీ, అక్టోబర్ 28 2009) - భారతదేశపు వందలాది, వేలాది రోగులు అనవసరంగా భరించలేని నొప్పితో అవస్థ పడుతున్నారని హ్యూమన్ రైట్స్ వాచ్ (Human Rights Watch) అనే ఓ సంస్థ ఈ రోజు తాము విడుదల చేసిన ఒక రిపోర్టులో పేర్కొన్నారు. అంతులేని ఈ అనవసరపు వేదనకి కారణాలు మాదక ద్రవ్యంపై ప్రభుత్వం విధించిన పటిష్టమైన ఆంక్షలు, వైద్య సిబ్బందికి సరియైన శిక్షణ మరియు అవగాహన లేకపోవడం, సరిఅయిన వైద్యం సరిఅయిన సమయానికి అందకపోవడం వీటన్నిటి కారణంగా రోగికి మంచి ఫలితాలను ఇచ్చే నొప్పి మందులు చవకగా అందుబాటులో లేవు. 102 పేజీలు కల రిపోర్టు, "భరించలేని నొప్పి: పాలియేటివ్ కేర్‌ను అభివృద్ధి పరచవలసిన భారతదేశపు క్యాన్సర్ ఆసుపత్రుల"లో రోగులకు "మార్ఫిన్" అనే మందు అందుబాటులో లేదు. 70 శాతం పైగా రోగులు దీర్ఘకాలిక, నయంకాని జబ్బులతో బాధపడుతున్నారు. వీరందరికి నొప్పి అనేది సర్వ సాధారణం మరియు వీరికి ఉపశమన చికిత్స లేదా ఆత్మీయ చికిత్స (Palliative care) అనేది చాలా అవసరము. అట్టి వారికి కూడా నొప్పి మందు " మార్ఫిన్" అందుబాటులో లేదు. HIV వలన బాధపడే వారికి కూడా అది అందుబాటులో లేదు. HIV రోగులకు వైద్యం అందజేస్తున్న వైద్య సిబ్బందికి సరిఅయిన శిక్షణ లేకపోవడం ఇందుకు కారణం.

Human Rights Watch లో ఆరోగ్య మరియు మానవ హక్కుల పై పనిచేస్తున్న సీనియర్ రీసర్చర్ కథనం ప్రకారం భారతదేశపు ఆరోగ్య వైద్య వ్యవస్థ ఎంతో మంది రోగులు భరించరాని నొప్పితో బాధపడుతున్నా కాని నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఏమీ పట్టించుకోవడం లేదు. రోగికి ఆ నొప్పి ఎంత భయంకరమైనదంటే వారు నొప్పికన్నా చావు మంచిదని భావిస్తారు.

చివరిదశలో ఉన్న క్యాన్సర్ రోగులకు నొప్పి అనేది సర్వసాధారణం. ప్రతి సంవత్సరం అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ తో ఉన్నవారు భరించలేని నొప్పితో బాధపడుతున్నారని అంచనా వేశారు. వీరే కాక, HIV ,T.B .మరియు ఇతర రోగాలతో బాధపడుతున్నవారికి కూడా ఈ నొప్పి నుండి ఉపశమనం లేదు.

రిపోర్టు కథనం ప్రకారం నొప్పి చికిత్స మరియు ఉపశమన చికిత్సకి మూడు అడ్డంకులు ఉన్నాయి.

**పటిష్ట మాదక ద్రవ్య నిరోధక చట్టం :** భారతదేశపు ఎన్నో రాష్ట్రాలలో విధించబడిన పటిష్టమైన మాదక ద్రవ్య నిరోధక చట్టం వలన ఎన్నో ఆరోగ్య వైద్య సంస్థలు మరియు ఫార్మసీలకు "మార్ఫిన్" మందు అందుబాటులో లేదు. కేంద్ర ప్రభుత్వం 1998 లో అన్ని రాష్ట్రాలని తమ తమ నియమ నిబంధనాలను సడలించి లేదా మార్పు చేసి మార్ఫిన్ అందుబాటులో ఉండేటట్లు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేసినా, ఇంకా సగానికి పైన రాష్ట్రాలు సడలించిన నియమాలని అమలుపరచలేక పోయాయి.

**డాక్టర్లకి శిక్షణ ఇవ్వలేక పోవడం :** భారతదేశపు ఎంతో మంది డాక్టర్లకి నొప్పికి ఎలా తగ్గించి చికిత్స చేయాలో తెలియదు. దానికి కారణం ఎన్నో మెడికల్ కోర్సులలో వైద్య పాఠ్య ప్రణాళికలో నొప్పి, చికిత్స మరియు పాలియేటివ్ కేర్ గురించిన ప్రస్తావన లేదు. దాని మూలంగా ఎందరో వైద్య విద్యార్థులు, డాక్టర్లకి ఎటువంటి శిక్షణ మరియు అవగాహన లేదు.

**వైద్య ఆరోగ్య సేవలలో పాలియేటివ్ కేర్ అంశాన్ని పొందు పరచక పోవడం :** కేంద్ర క్యాన్సర్ మరియు నియంత్రణ కార్యక్రమాలలో పాలియేటివ్‌కేర్‌కి ఎటువంటి ప్రాముఖ్యతని ఇవ్వలేదు. దాని కారణంగా ఎంతో ముఖ్య అంశం అయిన పాలియేటివ్ ప్రాముఖ్యత తగ్గి, ఎటువంటి నిధులు కేటాయించక పోవడమే కాకుండా దానిని చిన్న చూపు చూస్తున్నారు.

"మార్ఫిన్ 'ఓపియమ్' అనే మొక్క నుండి తయారు చేయబడుతుంది. ప్రపంచ దేశాలన్నింటిలో మన భారతదేశం చట్టబద్ధంగా 'ఓపియమ్' ను పండించడంలో ముందంజలో ఉంది. అయినప్పటికి ఉత్పత్తి అయిన అధిక శాతం ఇతర దేశాలకి ఎగుమతి చేయడానికే సరిపోతుంది. దీని మూలంగా ఎన్నో వేల మంది నొప్పితో అనవసరంగా బాధపడుతున్నారు" - లోమన్.

క్యాన్సర్ పేషంట్లకి సరిఅయిన నొప్పి చికిత్స అందుబాటులో ఉందా లేదా అనే అంశం పై ఈ రిపోర్టు కేంద్రీకృతమైంది. ' మార్ఫిన్' వినియోగ రిపోర్టులను పరిశీలించిన తరువాత కేవలం 4 శాతం కన్నా తక్కువ క్యాన్సర్ రోగులకి నొప్పి చికిత్స అందుబాటులో ఉంది. అదీకాక క్యాన్సర్‌కి కేటాయించే నిధులు కూడా పాలియేటివ్‌కేర్‌కి అందుబాటులో లేవు. మరియు దాని ప్రాముఖ్యత ఎక్కడ వివరించబడలేదు.

లోమన్ కథనం ప్రకారం 'రీజినల్ క్యాన్సర్ సెంటర్ల"లో క్యాన్సర్ నియంత్రణకి కేటాయించే నిధులని అధికం చేయవలసిన బాధ్యత భారతదేశం ప్రభుత్వం పైన ఉంది. కాని ఆ కేంద్రాలలో నొప్పి, చికిత్స మరియు పాలియేటివ్‌కేర్ ప్రాముఖ్యత తెలియనంత వరకు ఆ కేటాయించిన నిధులు దీర్ఘకాలికంగా నయంకాని క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకి ఎలాంటి ఉపశమనం కలిగించలేదు.

నొప్పి నివారణ కూడా ఒక అంతర్జాతీయ మానవ హక్కుగా పరిగణించాలా లేదా? అనే అంశం పైనా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం **(Human Rights Organization)** ఆ రిపోర్టులో ప్రధానాంశంగా పరిగణించింది. **Human Rights Watch** ఉద్దేశ్యం ప్రకారంగా రోగులకు అన్ని మందులు 'మార్ఫిన్'తో పాటుగా సక్రమంగా అందించే బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని గట్టిగా నమ్ముతుంది. అదీకాక ఆరోగ్య వైద్య సిబ్బందికి ఆ మందులు ఎలా ఉపయోగించాలి, వాటి ప్రత్యేకత గురించిన శిక్షణని ఇవ్వడంతో కూడా ప్రభుత్వం బాధ్యత వహించాలి. ప్రభుత్వం ఆ బాధ్యత వహించని పక్షంలో ఆరోగ్య హక్కులని ఉల్లంఘించినవారవుతారు. మానవ హక్కుల సంస్థ యొక్క వాదన ఏమిటంటే మన ప్రభుత్వం నొప్పి నివారణ సరిగా అమలు పరచకుంటే అది వాళ్ళ హక్కుకి భంగం కలిగించినట్లుగా ఉంటుంది. ఎంతో మంది రోగులు నొప్పి వలన తీవ్రమైన బాధ, ఆవేదనతో కృంగి, కృషించి పోతారు. దీనిని మనము చాలా తేలికగా నివారించవచ్చు. దీనికి పెద్దగా ఖర్చు అవసరం లేదు.

**రోగుల యొక్క స్వీయ అనుభవాలు : -**

1) ఎవరో నన్ను సూదులతో గుచ్చినట్లుగా వుంటుంది. రెయింబవళ్ళు ఆ నొప్పితో ఏడుస్తూనే వుండేదాన్ని ఆ నొప్పి భరించడం కన్నా చావు ఎంతో మేలు దానికి చావు ఒక్కటే పరిష్కారం.

**- ప్రియ, హైదరాబాద్, రొమ్ము క్యాన్సర్ రోగి**

2) పుండు మీద కారం చల్లినట్లుగా వుంది నా కాళ్ల వేదన, నొప్పి. ఆ నొప్పి భరించరానిదిగా ఉండడం మూలంగా నాకు చావాలని వుంది. నాకు చాలా భయంగా ఉంది. నేను తట్టుకోలేను. నొప్పి పెట్టే ఆ కాళ్లనే తీసివేస్తె ఎలా ఉంటుంది.కనీసం అప్పుడయినా నా కాళ్ల నొప్పి తగ్గుతుందా?

**-దిల్‌వార్ జోషి, హైదరాబాద్, ఎముకల క్యాన్సరుతో బాధపడుతున్న ఒక్క నేపాలి.**

3) కేవలం రోజు రాత్రి గంటకి మించి నిద్రపోయేదాన్ని కాదు. ఎన్నో నిద్ర మాత్రలు వాడేదాన్ని కాని ఏమి ప్రయోజనం ఉండేది కాదు. మార్ఫిన్ మాత్ర వేసుకున్న తరువాత ఎంతో బాగా అనిపించింది ఈ పాలియేటివ్ డిపార్ట్‌మెంటు నాకు ఒక్క స్వర్గసీమ లాగా అనిపిస్తుంది.

**-శృతి శర్మ, హైదరాబాద్, రొమ్ము కాన్సర్ రోగి**

4) నాకు విపరీతమయిన నడుము ఇంకా రెండు కాళ్ల నొప్పులు. నొప్పి వలన నా కాళ్ళు వంకర తిరిగిపోతాయి. ఎవరో గుచ్చుతున్నట్లు, పొడుస్తున్నట్లు తట్టుకోలేని నొప్పితో విలవిలలాడిపోతుంటాను. రాత్రులలో నొప్పి ఎక్కువవుతుంది. నాజీవితంలో ఎనో నిద్ర లేని రాత్రులు

**- పిళ్లై, త్రివేండ్రం వెన్నుపూస కాన్సర్, టి.బి. మరియు హెచ్.ఐ.వి. రోగి**

5) నాకు పొత్తి కడుపు, నడుము నొప్పి వస్తూవుంటుంది. ఈ నొప్పి ఇప్పుడు నా మర్మాంగాలకి కూడా వ్యాపించింది. ఆ నొప్పి రోజంతా వుండమే కాకుండా మొత్తం ఒళ్లంతా పిండినట్లుగా పాకినట్లుగా ఉంటుంది. దాని మూలంగా నాకు ఎంతో చిరాకుగా, విసుగుగా ఉండేది. నేను ఎన్నో సార్లు డాక్టర్ గారికి నా నొప్పి గురించి చెప్పి, దానినుండి నన్ను విముక్తి చేయమని వేడుకున్నాను. కాని ఎన్ని మందులు వాడినా నాకు నొప్పి నుండి ఉపశమనం దొరక లేదు.

**-కమల కన్వర్, జయిపూర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రోగి**

సంప్రదించవలసిన చిరునామా :

**డియిడ్రిక్ లోమన్**

ఫోన్ : 919654089973 లేదా 1 646 645 4902 లేదా

**E-mail: lohmand@hrw.org**